# విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

మలికిపురం: ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌ల ద్వారా అందిస్తున్న బైజూస్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మలికిపురం జెడ్పీటీసీ సభ్యురాలు బల్ల ప్రసన్నకుమారి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బట్టేలంక, రామరాజులంక, మట్టపర్రు, కత్తిమండ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను ఆమె అందించారు. సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యతో పాటే సాంకేతిక విద్యను అందించాలని సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం చరిత్రాత్మకమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటారని వారికి సాంకేతిక పరమైన మౌలిక వసతులు కల్పిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని గ్రహించిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనని ఆమె అన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ ఆరేటి రంగనాయకులు, కడలి దుర్గాదేవి, కాకర శ్రీనివాస్, ఎంపీటీసీ చిట్టాల శ్రీనివాస్, నాయకులు మేడిచర్ల రాము ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.








కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

కు:
(1) శ్రీ బొరుసు భాస్కరరావు, తండ్రి: బి. రాఘవులు, డి.నెం. 3-52, పెదపట్నం లంక, మామిడికుదురు, ఆంధ్రప్రదేశ్-533247 (ఋణగ్రహీత).
(2) శ్రీ బొరుసు ఆదినారాయణ, తండ్రి: బి. రాఘవులు, డి.నెం. 3-52, పెదపట్నం లంక, మామిడికుదురు, ఆంధ్రప్రదేశ్-533247 (సహ-ఋణగ్రహీత).
(3) శ్రీ ఎమ్. వాగేశ్వరరావు, తండ్రి: సత్యం, పెదపట్నంలంక, మామిడికుదురు-533247(హామీదారు).
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, నగరం మామిడికుదురు బ్రాంచ్ నుండి శ్రీ బొరుసు భాస్కరరావు, తండ్రి: బి. రాఘవులు & శ్రీ బొరుసు ఆదినారాయణ, తండ్రి: బి. రాఘవులు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 38207970000220 | రూ. 6,50,000/- తేది: 08.08.2015 | రూ.5,99,092.03/- తేది 30.11.2022 నాటికి | 8.95%(ROI)+2% Penal Interest |

మారు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలను తగు విధంగా హామీ కల్పించబడినవి. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 20.11.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.5,99,092.03/- (అక్షరాల ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల తొంభై రెండు రూపాయలు మరియు మూడు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులు మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, పెదపట్నం లంక, గ్రామం, ఆర్ ఎస్ నెం. 22/17 డోర్ నెం. 3-52, మొత్తం ఎ. 0.08 సెంట్లులో ఎ. 0.02 సెంట్లు (97 చ॥గ॥) జిరాయితీ మెట్ట భూమి & బిల్డింగ్. హద్దులు: తూర్పు: ఈ సర్వే నెంలో ర్యాలి చిరంజీవి భూమి, దక్షిణం: బొరుసు నారాయణ రావు మరియు ఇతరుల భూమి, పడమర: నిట్టల సూర్య భాస్కరరావు భూమి, ఉత్తరం: మంచాల వెంకటరత్నం భూమి. టైటిల్ హోల్డర్: శ్రీ బొరుసు భాస్కరరావు & శ్రీ బొరుసు ఆదినారాయణ.

తేది: 01.12.2022, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# పథకాలతో పేదల జీవన ప్రమాణం మెరుగు

- ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు
- పుల్లేటికుర్రులో గడప గడపకూ..


పుల్లేటికుర్రులో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో వారి జీవన ప్రమాణం మెరుగవడంతో సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. పుల్లేటికుర్రులో గడపగడపకూ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వివరాలు తెలియజేస్తూ సమస్యలపై ప్రజలను ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతోందన్నారు. ప్రతి గ్రామానికి ముగ్గురు గ్రామ కన్వీనర్లను ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే నెలలో వలంటీర్లకు ఇద్దరు గృహసారథులను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలు, కుల, మత భేదం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని తీసుకువచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అంతా అండగా ఉండి, తిరిగి వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుందామన్నారు. డ్రైనేజీలు, రహదారులు, ఇళ్ల స్థలాలు, హౌసింగ్ లోన్లు ఇప్పించాలని ఎమ్మెల్యే చిట్టిబాబుకు స్థానికులు వివరించారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు కొర్లపాటి కోటబాబు, అందె వెంకటముక్తేశ్వరరావు, ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు, నందుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంధులతో కలసి ఎమ్మెల్యే నూతన సంవత్సర వేడుకలు


ప్రత్యేక ప్రతిభావంతుల సమక్షంలో నూతన సంవత్సర కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

రావులపాలెం: నూతన సంవత్సరం అందరికీ కొత్త వెలుగులను తీసుకురావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం నాలుగు మండలాల్లో ఉన్న సుమారు 100 మంది ప్రత్యేక ప్రతిభావంతులను (అంధులు, మానసిక దివ్యాంగులు)లను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆయన తన స్వగృహానికి ఆహ్వానించారు. వారందరి సమక్షంలో వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలను సందడిగా శనివారం రాత్రి నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతులైన వారందరికీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వయంగా విందు వడ్డించారు. అనంతరం వారందరి సమక్షంలో న్యూఇయర్ కేకు కట్ చేసి తినిపించారు. అలాగే వారికి నూతన సంవత్సర బహుమతులను అందజేశారు.

## సబ్ ట్రెజరీ ఎస్‌ఏ సుజాతకు పదోన్నతి

కొత్తపేట: స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేసిన గుబ్బల సుజాత ఎస్టీఓగా పదోన్నతి పొంది, పోలవరం బదిలీ అయ్యారు. శనివారం స్థానిక కార్యాలయంలో సుజాత పదోన్నతి, వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఎస్టీఓ ఎస్.విజయసారథి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యాలయం తరఫున, ఎస్టీఓ విజయసారథి, సిబ్బంది, తాలూకా ఎన్జీవో అసోసియేషన్ తరఫున అధ్యక్షుడు మోటూరి రామారావు, పెన్షనర్స్ సంఘం తరఫున అధ్యక్షుడు వై.సత్తిరాజు, ప్రధాన కార్యదర్శి ఏవీ సుబ్బారావు, ఎస్టీఓ ఆఫీస్ ఎస్‌ఏ బి.వెంకటేశ్వరరావు, ఎం.రజని, ఎస్.వరలక్ష్మి, ఎ.సురేష్, సబ్ ట్రెజరీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు సుజాతను సత్కరించారు.

## కొబ్బరి రైతు, డ్రైవర్‌పై లారీ యూనియన్ సభ్యుల దాడి

- 20 మందిపై కేసు
- పోలీసుల అదుపులో ఏడుగురు

మామిడికుదురు: కొబ్బరి లోడింగ్, అన్‌లోడింగ్ విషయంలో ఏర్పడిన వివాదం చినికి చినికి గాలివానగా మారింది. కొబ్బరి రైతులు, లారీ యూనియన్ ప్రతినిధుల మధ్య ఏర్పడిన ఈ వివాదం ఏర్పడింది. పాశర్లపూడి బాడవలో లారీ యూనియన్ ప్రతినిధులు తమపై దాడి చేశారంటూ గెద్దాడకు చెందిన రైతు, లారీ యజమాని నేదూరి సుబ్రహ్మణ్యం, విజయవాడ కృష్ణలంకకు చెందిన లారీ డ్రైవర్ కొమ్మె రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా పోలీసులు 20 మంది లారీ యూనియన్ ప్రతినిధులపై శనివారం కేసు నమోదు చేశారు. నగరం ఎస్సై ఎస్‌కే జానీబాషా కథనం ప్రకారం.. ఉభయ గోదావరి జిల్లాల లారీ యూనియన్ కొన్ని రోజులుగా సమ్మె చేస్తోంది. పండగ సీజన్ కావడంతో యూనియన్‌లో సభ్యత్వం లేని లారీలను విజయవాడ నుంచి తీసుకువచ్చారు. వాటిలోకి కూలీలు కొబ్బరి కాయలు ఎగుమతి చేస్తున్నారు. ఇంతలో సమ్మె చేస్తున్న లారీ యూనియన్ ప్రతినిధులు అక్కడకు చేరుకుని లోడింగ్‌ను అడ్డుకున్నారు. తాము యూనియన్‌లో సభ్యులం కాదని, సమ్మెతో తమకు సంబంధం లేదని నేదూరి సుబ్రహ్మణ్యం, డ్రైవర్ కొమ్మె రమేష్ చెప్పారు. దీంతో యూనియన్ ప్రతినిధులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక్కడ లోడు పూర్తయిన అనంతరం సుబ్రహ్మణ్యం, రమేష్‌లు లారీని పాశర్లపూడి బాడవకు తీసుకువెళ్లారు. అదే సమయంలో మరి కొంత మందిని వెంట పెట్టుకుని లారీ యూనియన్ ప్రతినిధులు అక్కడకు చేరుకున్నారు. లారీని నిలుపు చేసేందుకు ప్రయత్నించారు. డ్రైవర్ రమేష్ లారీని ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించగా.. అతడిని డ్రైవర్ సీటు నుంచి బయటకు లాగి, దాడి చేశారు. రైతు, లారీ యజమాని సుబ్రహ్మణ్యంపై కూడా దాడికి దిగారు. లారీ టైర్లలో గాలి తీసేసి, వాల్‌నెక్‌లు ధ్వంసం చేశారు. సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గాయపడిన బాధితులను రాజోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లారీ యూనియన్‌కు చెందిన ఏడుగురిని అదుపులోకి తీసుకుని కేసు విచారణ చేపట్టామని ఎస్సై చెప్పారు.

## అంతర్జాతీయ సాంస్కృతికోత్సవాల్లో కోనసీమ గరగ, వీరనాట్యం


ఢిల్లీలో ఉత్సవాల డైరెక్టర్ ప్రతిభ నుంచి సర్టిఫికెట్, జ్ఞాపిక అందుకుంటున్న ఏసు వెంకట ప్రసాద్

కొత్తపేట: ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫెస్టివల్–2022(సాంస్కృతికోత్సవాలు)లో మండలంలోని పలివెల గ్రామానికి చెందిన కొమారిపాటి ఏసు వెంకట ప్రసాద్ నేతృత్వంలోని గరగ, వీరనాట్య బృందాలు ప్రత్యేక ప్రశంసాపత్రం అందుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన ఢిల్లీ ఇండియా గేటు వద్ద డిసెంబర్ 28 నుంచి మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరిగాయి. దేశ విదేశాల నుంచి సుమారు 2,500 మంది కళాకారులు పాల్గొన్నారు. ఇందులో కొమారిపాటి బృందం ప్రదర్శించిన గరగ, వీరనాట్యాలు నిర్వాహకులు, ప్రేక్షకుల ప్రశంసలందుకున్నాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్సవాల ఫౌండర్ డైరెక్టర్ ప్రతిభ ప్రహీద్ చేతుల మీదుగా కొమారిపాటి శుక్రవారం రాత్రి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. గత నెలాఖరులో రాజమహేంద్రవరంలో జరిగిన జగనన్న సాంస్కృతిక స్వర్ణోత్సవాల జోనల్ స్థాయి పోటీల్లో కూడా గరగ నాట్యం విభాగంలో కొమారిపాటి ఏసు వెంకట ప్రసాద్ బృందం, వీరనాట్యం విభాగంలో కొరివి సత్తిబాబు బృందం ప్రథమ స్థానంలో నిలిచాయి. తద్వారా కొమారిపాటి గరగ నాట్యం ఈ నెల 19, 20 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై, ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. కోనసీమ కళా ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఏసు వెంకట ప్రసాద్‌ను, బృంద సభ్యులను ప్రముఖ శిల్పి, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కళాస్రవంతి సంగీత, వాయిద్య, కృత్య కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు డి.రాజ్‌కుమార్ వుడయార్, కళాసాహితి అధ్యక్షుడు పెన్మెత్స హరిహర దేవకరాజు, ప్రధాన కార్యదర్శి గిడ్డి సుబ్బారావు, సభ్యులు నటరాజ కళాసమితి అధ్యక్షుడు నల్లా సత్యనారాయణమూర్తి అభినందించారు.

## రేపు ఉత్తర ద్వార దర్శనం

సఖినేటిపల్లి: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్టు అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 6.30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనాలకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

## ఎంపీడీఓగా 'బాలాజీ'

రాజోలు: మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)గా నిమ్మగడ్డ బాలాజీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా డీపీఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై రాజోలు ఎంపీడీఓగా వచ్చారు. ఇంతవరకు ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఐతా కుమార్ పెదపూడి ఏఓగా బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ బాలాజీని కుమార్, ఎంపీపీ కార్యాలయ ఏఓ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## శెట్టిబలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను దేవస్థానం ఈఓ ఎంకేటీ నాగవరప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. స్వామి వారి సన్నిధిలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. నూతన సంవత్సరం పేరిట ముద్రించిన క్యాలెండర్లను స్వామి వారి ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచితంగా పంచారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొక్కా పెద్దిరాజు, దేవస్థానం మాజీ చైర్మన్ మొల్లేటి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొంతు భాస్కరరావు, కార్యదర్శి కేతా ఏడుకొండలు, సంయుక్త కార్యదర్శి గుబ్బల అర్జునరావు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.
















# సాక్షి సండే క్లాసిఫైడ్స్

### Automobiles

**VEHICLES FOR SALE**

■ 2003 మోడల్ ALTO (ఆల్టో) మారుతి కారు లైఫ్‌టాక్స్ కట్టినది. పవర్ స్టీరింగ్ A.C, మంచి కండిషన్ కారు అమ్మకమునకు కలదు. KKD. Ph : 94921 23355 [V- 1664]

### Education

**TUTION**

■ ఇంటర్, డిప్లమో, బి.టెక్ ఫెయిల్ అయిన వారికి 100% పాస్ ట్యూషన్ స్పెషల్ బ్యాచెస్ & స్పోకెన్ ఇంగ్లీష్ కంప్యూటర్ ఆల్ కోర్సెస్ బి.టెక్ అకాడమీ, రాజమండ్రి. ✆ : 92472 46181 [R-868]

### Real Estate

**REAL ESTATE**

■ కాకినాడ, దీడిగలో ప్రక్క ప్రక్కనే ఉన్న రెండు 164 చ॥గజాలు (28X53), ఈస్ట్ ఫేసింగ్‌లో గల స్థలాలు అమ్మకమునకు కలవు. చ॥గజం. 15,500. ఫోన్: 94937 07906 [V-1675]

■ పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి గుడి దగ్గరలో F.K. పాలెం సెంటర్ నందు KUADA LAYOUTలో సైట్స్ అమ్మకంనకు కలవు. సంప్ర : 7386089089, 9951554477. [C-789480]

**పొలం అమ్మకం**

■ రామచంద్రపురం మండలం చోడవరం గ్రామం అనుకుని 2 బోర్లు, చెరువు, చావిడిగల 3 పంటలు పండే 11 యు॥లు వరి పొలం అమ్మకం. సెల్ : 95050 53753 [R-875]

**COMMERCIAL SPACE FOR SALE**

■ చింతలపూడి- గంటావారివీధిలో 40 అ॥ రోడ్డు అనుకొని L బిట్ 2266 గ॥ల్లో పూర్తిస్థాయి షెడ్లు, ఫ్లోరింగ్, 35HP కరెంట్ వసతులు గలది అమ్మకము. సంప్ర॥ 91333 33601, 98664 27200. [C-789496]

**FLAT FOR SALE**

■ RJY కొంతమూరు ప్రకాశం ఎంప్లాయిస్ కాలనీ 60Ft రోడ్‌లో రెడి టు ఆక్యుపై 2 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ : 95333 33244, 81434 34369 [R-5447]

■* రాజమండ్రిలో 166 గజాలు ఇండివిద్యు వల్ హౌస్ 36 లక్షలు * 2 BHK FLAT, 1200 Sft 30 లక్షలకే * RUDA లో స్థలం అగ్రిమెంట్‌పై Honda Activa Free ✆ : 97044 25384 [R-4983]

■ కాకినాడ బుర్రావారి వీధి, సూర్యనారాయణ పురంలో 2వఫ్లోర్‌లో 2BHK & 1BHK-3No, టెర్రస్‌లో 1BHK & ఎక్స్టెన్షన్ రైట్స్‌తో అమ్మకం, సెల్ : 9948289088, 9398977817 [G-5793]

■ కాకినాడ, గాంధీనగర్ మాధవరావు వీధిలో (పాత పోస్టాఫీసు వీధి) A.M. స్వామి ప్యారడైజ్ ఫామ్స్ అపార్ట్‌మెంట్‌నందు 3BHK 1800 Sft. & 1856 Sft. ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ (ఫ్లోర్‌కు 2 మాత్రమే) కార్ పార్కింగ్‌తో అమ్మకము. Ready to Occupy. ✆ : 94401 77259 [R-344]

**HOUSE FOR SALE**

■ రాజమండ్రి సిటీ, తుమ్మలావ సాంబశివ రావు పేట, 6వ వీధి, #20-22-12లో 200 + చ॥గలలో 3 పోర్షన్ల డాబా అమ్మకం కలదు. Cont: 99634 17965, 83096 81184 [R-4974]

■ రాజమండ్రి వి.ఎల్.పురం చక్రధర హాస్పిటల్ అనుకొని వున్న డో.నెం .85-9-11/4లో గల 303 చ॥గ॥లో గల W/F బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ : 98493 99015 [R-5465]

**SITE FOR SALE**

■ కాకినాడ-సామర్లకోట మధ్య మాధవపట్నం సత్యనారాయణ నగర్ ఎలిమెంటరీ స్కూల్ వెనుక 247 చ॥గ ల S/F స్థలం అమ్మబడును. Cont ✆ : 98664 23223, 97059 58772 [R-1580]

■ రాజమండ్రి - బొమ్మూరు - రాజోలురోడ్ Govt Polytechnic ప్రక్క సందులోగల Bapi Raju Layout నందు 406 చ॥గ॥ East - Sourth Facing స్థలం అమ్మకమునకు కలదు. ✆ : 63030 10781, 73823 35388 [R-928]

**PLOT FOR SALE**

■ RJY రాజానగరం పటికలేరులో కార్తికేయ డెవలపర్స్ & రిసార్ట్స్ వారి న్యూ మెగా గుడాఅప్రూవల్ లే అవుట్స్ నందు గజం కేవలం 6000/-లకే ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే. సంప్ర: ✆ : 98666 25669, 9177721888 [R-5434]

■ కాకినాడకి అతిదేవవలో 100 గజాల నుండి ఇండ్ల స్థలములు అమ్మకానికి కలవు. గజం కేవలం రూ.7,999/-. కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి 5 కి.మీ మాత్రమే. ✆ : 99599 94804, 95423 77377 [R-357]

■ విజయవాడ దగ్గరలో పెనమలూరు, ఈడుపుగల్లు, కంకిపాడు గ్రామాలలో జనచైతన్య, లింగమనేని వెంచర్స్‌లో ప్లాట్స్ మార్కెట్ ధరకి కొనబడును. ఫోన్: 98484 32502 P [V-1683]

■ కాకినాడ అయోధ్యనగర్ నందు 1100 చ॥గ॥ స్థలం & సాంబమూర్తినగర్ నందు 330 చ॥గ॥ స్థలం అతి తక్కువ ధరకు అమ్మబడును. ఫోన్: 73969 98125 [V-5579]

■ రాజమండ్రి, శ్యామలనగర్, ఓంకార్ స్ట్రీట్‌లో 200చ.గజాలు, North Facing ప్లాట్ క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. సంప్ర. : 9370600475. [HA-10012]

■ Plot for Sale 308 sq. yds North facing Teachers colony near NH 216A, Tanuku W.G.Dist Ap call : 9347237673 [HA-90352]

**TO-LET**

■ RJY తాలూకా ఆఫీసు ఎదురుగా మెయిన్ రోడ్‌కు చేర్చి RSN కాంప్లెక్స్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ షోరూమ్‌లకు, షాపులకు 1st ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ : 0883-2444222 [R-5457]

### Services

**BUSINESS OFFER**

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

■ INDIAN Stock Marketలో Trading చేస్తూ ప్రతిరోజు రూ.5,000/- సంపాదించాలను కొంటున్నారా! అయితే సంప్ర : 60096 48023 [V-2446]




**GOLD FINANCE**

■ బంగారం బ్యాంకుల్లో, ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నది విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 81795 84939 [R-5467]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786652]

**ASTROLOGY**

■ కేరళ మాంత్రిక సాయి స్వరూప జోతిష్య ప: వి. అయ్యప్పన్ (స్త్రీ/పు) వశీకరణం, సంతాన, ఉద్యోగ, ప్రేమ వివాహం, సతి-పతి కలహం, ప్రేమలో మోసపోవడం ఏలాంటి గుప్త కష్టకర నిఘూడ సమస్యలకు శాశ్వత పరిష్కారం. సంప్ర॥ 9008429340 [Y-746944]

**HEALTH CARE**

■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్స్‌కు. రాజమండ్రి : (ఇంతకు ముందు మెట్రోలాడ్జి) ఇప్పుడు Same కేంప్ "శ్రీ సాయిలక్ష్మి లాడ్జిలో మందులు" SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 3, 17 తేదీల్లో మందులు [V- 2524]

**OLD AGE HOME**

■ కేర్ పెయిడ్ ఓల్డ్ ఏజ్ సీనియర్ సిటిజన్ హౌస్ : కాకినాడలో నూతనప్రారంభం. A/C, Non A/C రూమ్స్, వెజ్&నాన్‌వెజ్ ఫుడ్, వాకింగ్ ట్రాక్ & స్విమ్మింగ్ పూల్ ప్రశాంతమైన వాతావరణంలో మీ కేర్ మా బాధ్యత, 24x7 డాక్టర్ పర్యవేక్షణలో ✆ : 73066 35539 [R-336]

**MUSIC**

■ గాత్రం, వీణ, ఫ్లూట్, వయోలిన్, కీబోర్డ్, గిటార్, తబలా, రిథమ్‌ప్యాడ్స్, జాజ్ డ్రమ్స్ మొ॥ నేర్పబడును. ఆన్‌లైన్ క్లాసులు SPS మ్యూజిక్ అకాడమీ, కాకినాడ, భానుగుడి సెంటర్, రాజమండ్రి, దానవాయిపేట, అమలాపురం, గణపతి థియేటర్ దగ్గరలో. ✆ : 94414 48920 [R-5441]

**TOURS & TRAVELS**

■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357 [HA-89353]

### Wanted

■ Experienced, Qualified Female Teachers to teach 4th all subjects Telugu High School Sadhana High School, Tilak St., Kakinada ✆ : 98482 26333 [R-369]

■ రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అమెజాన్ ప్రొడక్ట్స్ డెలివరీ చేయడానికి "మహిళలు, పురుషులు అసోసియేట్స్ కావలెను. జీతం : రూ.12000/- + పెట్రోల్ ఇవ్వబడును. ✆ : 083400 86562; 085228 21755 [R-5461]

■ జాబ్స్: సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 8 గంటలు. జీతం: 10,000/-, PF + ESI కలదు. ✆ 90005 61353, 94922 36936 [B-755]

■ గార్మెంట్స్‌షాపులో సేల్స్ గర్ల్స్ (రోజుకి 350/-) సేల్స్ బాయ్స్ (రోజుకి 400/-) కావలెను. ఉచిత వసతి + భోజనం. పవన్ ఫ్యామిలీ ఆఫర్‌మాల్, ద్వారకానగర్, వైజాగ్ -16 ఫోన్: 62811 60029, 94408 02456 [V- 424]

■ ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]

■ కీర్తన హోం కేర్ నందు విజయవాడలో వృద్ధులను, పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16,000/-.6301417750, 9666475924 [G-782496]

■ WANTED TEACHERS Pre-Primary : Mother Teachers, Primary- Eng, EVS, Maths, Higher : Eng, Physics, Biology. Nath Vidyaniketam, Whpp : 96764 24252. [C-789485]

■ రాజమండ్రి కాకినాడ లి॥ సంస్థలకు & బ్రాంచి ఆఫీసుకు లేడి అసిస్టెంట్స్ సూ॥వైజర్స్, గార్డ్స్, హౌస్ కీపింగ్ కొరకు స్త్రీ/పు, హెల్పర్స్, టెక్నికల్ సిబ్బంది కావలెను. జీ: 12 వేలు to 23 వేలు Contact : 94928 33561 [R-5470]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520 [M-1203189]

■ కస్టమర్ కేర్ ఇన్‌ఛార్జ్ - జీతం : 15,000 + రూ.10,000 = రూ.25,000. కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-176]

■ డ్రైవర్ : లైసెన్స్ బ్యాడ్జి కలిగి అనుభవం కలిగిన వారు కావలెను. సంప్రదించండి. నయన ఐ కేర్, శ్రీనగర్, భానుగుడి, కాకినాడ - 3, ఇంటర్వ్యూ: 2-1-2023 (సోమవారం) మ॥ 11గం॥ నుండి 4 గం॥ వరకు.[R-15408]

■ ఇంట్లోపనిచేయుటకు ఆయాలు కావలెను.ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. నయన ఐ కేర్, భానుగుడి సెంటర్, కాకినాడ. ఇంటర్వ్యూ: 2-1-2023 సోమవారం ఉదయం 10.00 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు. [R-15407]

■ జీతం : రూ.15,000+5,000+10,000 "అప్‌డేటెడ్ టెక్నికల్ నాలెడ్జ్" కలిగిన టూ వీలర్ మెకానిక్ కావలెను. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-174]

■ హెల్పర్లు కావలెను. జీతం: రోజుకు రూ.600/- నెలకు - రూ.18,000/- మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-171]

■ కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న ఇన్‌ఛార్జ్ కావలెను (Gents Only) జీతం : రూ.15,000/- నుండి రూ.20,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-170]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంట్‌కేర్/ ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 99665 68882, 99634 89661 [HA-789]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటిదగ్గర ఉంటూ పార్ట్ టైం/ఫుల్ టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776241]

■ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్రదించండి. జీతం : రూ.20,000/- నుండి రూ.25,000/- వరకు. Cont: శ్రీ దేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-172]

■ Urgent Requirement For A Reputed Company (NUZ CAREER) General Workers, Welders, Plumber, Electrician, Mason, Painters, Packing Hotel / Hospital Cooks, Kitchen Helper's, Cleaners, Waiter's, Delivery Boys, Light & Heavy Drivers, Nurses, Housemaids, Both Male & Female Workers, 10th pass / Fail. Ph : 78010 72347 [V- 6022]

■ కార్తికేయ ఎలక్ట్రికల్ వెహికల్స్: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్/ మేనేజర్స్ కావలెను. 1)గొల్లప్రోలు, 2)దివిలి, 3)సామర్ల కోట/ పెద్దాపురం, 4)తిమ్మాపురం - కాకినాడ-5, 5) కరప, 6) బిక్కవోలు / రామచంద్రాపురం, యానాం/ తాళ్ళరేవు ఏరియాలలో పనిచేయుటకు జీతం+ కమీషన్ కలదు. సామర్లకోట నందు రిసెప్షనిస్ట్ (Female), టెలికాలర్స్ కావలెను. ఇంటర్వ్యూ–1&4, అర్హత: డిగ్రీ send Resume - Email:ID: Karthikeyaevkkd@gmail.com, Ph: 8019232429, 7780443854. [C-1143120]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ.: 400/-
అదనపు లైనుకు రూ.: 90/-
GST 5% Extra
రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02836,
తుని - 90109 67896, జగ్గంపేట - 98497 16488, యానాం - 90101 11140,
అమలాపురం- 9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్: 99516 02941, 08855-233559,
రామచంద్రపురం: సెల్: 99516 02936
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010

## సచివాలయ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏర్పాటు

**అంబాజీపేట:** మండలంలోని సచివాలయ ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేసుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఎ.అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కేవీడీ ఫణికుమార్, అనంతలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్లుగా నరేష్, సాయి, జనరల్ సెక్రటరీలుగా రాజు, జాబేజ్‌శాస్త్రి, వర్కింగ్ సెక్రటరీగా రాజ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా రమేష్, మాధురి, ట్రెజరర్‌గా ఎం.రవితేజ, మహిళా సెక్రటరీగా సరోజినీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని సంఘ సభ్యులు తెలిపారు. సచివాలయ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# సంక్షేమ పాలనకు వారధులుగా వలంటీర్లు

**రాజోలు:** రాష్ట్రంలో సంక్షేమపాలనకు వారధులుగా గ్రామాల్లో సేవలు అందిస్తున్న వలంటీర్లు నిలిచారని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శనివారం శివకోటి మంగెన గంగయ్య కాపు కల్యాణ మండపంలో మండలంలోని వలంటీర్లు, నూతనంగా నియమించిన గ్రామ సచివాలయ పార్టీ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న వలంటీర్లు గ్రామాల్లో సీఎం జగన్‌ను ఆదర్శంగా తీసుకుని సేవలు అందించాలన్నారు. ఎలాంటి వివక్షతకు తావులేకుండా నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలనే వలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. నూతనంగా నియమించిన గ్రామ సచివాలయ కన్వీనర్లను సమావేశంలో ఎమ్మెల్యే రాపాక వలంటీర్లకు పరిచయం చేశారు. గ్రామ సచివాలయాల్లో కన్వీనర్లు, వలంటీర్లు సమన్వయంతో సేవలు అందించి సీఎం జగన్‌ని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, సర్పంచ్‌లు నక్కా రామారావు, రేవు జ్యోతి, కుక్కల బేబికుమారి, మట్టా ప్రసన్నకుమారి, చొప్పల గుణనాథ్, రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కోటిపల్లి ఏస్తేరు రాణి, రాష్ట్ర నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, మంగెన సింహాద్రి, బందారు కాశీ పాల్గొన్నారు.


శివకోటిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

**మామిడికుదురులో..**

**మామిడికుదురు:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకు వచ్చే దిశగా వలంటీర్లు, కన్వీనర్లు పనిచేయాలని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం జరిగిన వలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశానికి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత కీలకమైన దశకు మనం చేరుకున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు వలంటీర్ల ద్వారానే ప్రజలకు చేరుతున్నాయన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం వినూత్నమైన పథకాలతో ప్రజల అభిమానం చూరగొందన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో ఇక నుంచి ప్రతి ఒక్కరూ జాగరూకతతో పనిచేయాలని నియోజకవర్గ పరిశీలకుడు గాదిరాజు వెంకటసుబ్బరాజు సూచించారు. సమావేశంలో ఎంపీపీ కుసుమ వనజకుమారి, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య కుమార్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఎండీవై షరీఫ్, ఎంపీటీసీలు వర్ధినేని రాము, జవ్వాది పద్మావతి, మల్లాడి వడ్డికాసులు, వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరిశెట్టి బాబి, పార్టీ నేతలు నయినాల రామకృష్ణ, కంచి శ్రీరామ్, గుబ్బల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.






















































